# The Word of Truth

# సత్యవాక్యము

క్రైస్తవ తెలుగు మాసపత్రిక

## రేడియో శ్రీలంక ద్వారా క్రీస్తు సంఘముల
## సువార్త ప్రసారములు

**తె లు గు — SATYA VANI**

ఆది, మంగళ, గురు, శుక్ర శనివారాల్లో మధ్యాహ్నం 2-30 గం॥లకు

**హిం ది — SATYA SUSAMACHAR**

మంగళవారము, గురువారము, శుక్రవారము — 9.00 to 9-15 p. m.

శనివారము — 1-45 to 2-00 p. m.

**ఇం గ్లీ షు — The Voice of Truth**

ఆదివారము — 9-30 to 9-45 p. m.

మంగళవారము — 9-30 to 9-45 p. m.

**త మి ళం — SATYA VAZHI**

మంగళవారము — 5-30 to 5-45 p. m.

గురువారము — 6-45 to 7-00 p. m.

శుక్రవారము — 6-45 to 7-00 p. m.

**మ ళ యా ళం — The Voice of Truth**

మంగళవారము — 3-45 to 4-00 p. m.

శుక్రవారము — 3-45 to 4-00 p. m.

---

ఈ కార్యక్రమములను అందరు వినండి. అందరికీ విన్పించండి.
తెలుగు, ఇంగ్లీషు భాషలలో లభ్యమగు ఉచిత బైబిలు
కరస్పాండెన్సు కోర్సు కొరకు ఈ దిగువ చిరునామాకు వ్రాయుండి.

# SATYA VANI

**P. O. Box 80, KAKINADA-533 001**

---

Razan Press, Kakinada.

# సత్యవాక్కు

## క్రైస్తవ మాసపత్రిక

**P. O. Box. 80, KAKINADA-533 001.**

*Editor* J. C. CHOATE — *Managing Editor* JOSHUA GOOTAM

Pleading for restoration of pure New Testament Christianity

సంచిక **12** — జూలై **1981** — సంపుటి **1**

# సంపాదకీయము

## దేవుని కృప

## *( The Grace of God )*

మానవుడు ఒక పాపి. అతడు పాపపు అపరాధమువలన జన్మించినందున పాపి కాదుగాని, తనకు తానే దేవుని ఆజ్ఞను అతిక్రమించుటవలన అతడు పాపి. అతడు దేవుని యాజ్ఞను మీరెను. అందువలన అతడు పాపి ఆయెను (1 యోహాను 3:4). బాధ్యతా యుక్త వయస్సు వచ్చిన తరువాత బాధ్యత నెరిగినవాడై అతడు దేవుని దృష్టిలో యుక్తము కానివాటిని చెడ్డవాటిని పలికెను, వాటిని చేసెను.

దేవుడు పరిశుద్ధుడు, పాపము లేనివాడు, పాపము చేయలేనివాడు గనుక, పాపము ఆయన సన్నిధిలో ప్రవేశింపదు. గనుక పాపముకు శిక్ష విధించబడవలెనని, న్యాయము జరిగించబడవలెని ఆయన కోరుచున్నాడు. గనుక మనుష్యుడేమి విత్తునో ఆ పంటనే కోయునని

బైబిలు చెప్పుచున్నది (గలతీ 6:7, 8). మరియు పాపము చేయువాడే మరణము నొందుననియు, పాపమువలన వచ్చు జీతము మరణమనియు బైబిలు చెప్పుచున్నది (యెహెజ్కేలు 18:20; రోమా 6:23).

అయితే దేవుడు మానవుని సృష్టికర్త (ఆది 2:7); ఆత్మలను ప్రేమించువాడు (యోహాను 15:13). మరియు ఎవడును నశింపవలెనని ఇచ్ఛయింపనివాడు గనుక ఒక బలిని అర్పించుటద్వారా ఈ లోక పాపములకు ప్రాయశ్చిత్తము చేయుటకు నిశ్చయించుకొనెను (రోమా 5:11). దానిని చేయుటకు ఆయన పాపరహితమైన బలిని అర్పించవలెను. దానిని జరిగించుటకు ఆయన కుమారుడైన యేసుక్రీస్తు ఒకే ఒక్కడుండెను. గనుకనే "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. లోకము తన కుమారునిద్వారా రక్షణ పొందుటకే గాని లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు" అని మనము చదువగలము (యోహాను 3:16, 17).

గనుక యేసుక్రీస్తు ఈ లోకమునకు వచ్చి మానవుని పాపముల కొరకు సిలువపై మరణించెనని బైబిలు చెప్పుచున్నది. "క్రీస్తుకూడ మీకొరకు బాధపడి మీరు తన అడుగు జాడలయందు నడుచుకొనునట్లు మీకు మాదిరి యుంచి పోయెను. ఆయన పాపము చేయలేదు; ఆయన నోటను ఏ కపటమును కనబడలేదు. ఆయన దూషింపబడియు బదులు దూషింపలేదు; ఆయన శ్రమపెట్టబడియు బెదిరింపక న్యాయముగా తీర్పు తీర్చు దేవునికి తన్ను తాను అప్పగించుకొనెను. మనము పాపముల విషయమై చనిపోయి నీతివిషయమై జీవించునట్లు ఆయన తానే తన శరీరమందు మన పాపములను ్రమానుమీద మోసికొనెను. ఆయన పొందిన గాయములచేత మీరు స్వస్థత నొందిరి" (1 పేతురు 2:21-24).

"ఏలయనగా మనలను దేవుని యొద్దకు తెచ్చుటకు అనీతిమంతులకొరకు నీతిమంతుడైన క్రీస్తు శరీర విషయములో చంపబడియు ఆత్మవిషయములో బ్రదికింపబడి పాపముల విషయములో ఒక్కసారే శ్రమపడెను" (1 పేతురు 3 : 18). అపొ. పౌలు ఇట్లు వ్రాసెను: "ఏలయనగా మన మింక బలహీనులమై యుండగా క్రీస్తు యుక్తకాలమున భక్తిహీనుల కొరకు చనిపోయెను. నీతిమంతునికొరకు సహితము ఒకడు చనిపోవుట అరుదు; మంచివానికొరకు ఎవడైన ఒకవేళ చనిపోవ తెగింపవచ్చును. అయితే దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడి పరచుచున్నాడు; ఎట్లనగా మన మింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను" (రోమా 5:6-8). ఇటువంటి వచనము లనేకములను మనము ఇంకా చూపించవచ్చును.

ఇప్పటివరకు మనము గ్రహించిన దేమిటి? తనకు తానే సహాయము చేసికొనలేని, రక్షించుకొనలేని మానవు డున్నాడు. అతడు తప్పిపోయి నాశన మగుచున్నాడు, అంటే పాపముకు శిక్ష విధించబడవలెనుగనుక పాపముతో మానవుడు చనిపోవలెను. కాని దేవుడు ఇప్పుడు దృశ్యములోనికి వచ్చుచున్నాడు. ఆయన మానవుని ప్రేమించుచున్నాడు గనుక ఈలోక పాపముల నిమిత్తము బలియాగముగా చనిపోవుట కొరకు తన కుమారుని యిచ్చుటకు ఆయన యిష్టపడుచుండెను. కృప అంటే అదే. పాత్రులు కానివారికి చూపించే దయ. మనుష్యుడు తనకు తానే రక్షించుకొన లేనప్పుడు, మానవుడు రక్షింపబడేటట్లుగా క్రీస్తు తన్ను తాను అప్పగించుకొనెను. సాటిలేని ఒక గొప్ప బహుమానమది. దీనియంతటినీ దేవునికి మానవుడు ఎన్నడు తీర్చలేడు. అతడు తన రక్షణను సంపాదించు కొన్నానని చెప్పుకొనుటకు సరిపడినన్ని మంచి కార్యములను చేయలేడు, ఆజ్ఞలకు లోబడలేడు, ఎక్కువ ఇయ్యలేడు, త్యాగము చేయలేడు, ఆరాధన చేయ

లేదు లేక మరింకేమైనా చేయలేదు. అపొ. పౌలు మనకిట్లు తెలియ జేయుచున్నాడు : "మీరు విశ్వాసముద్వారా కృపచేతనే రక్షింపబడి యున్నారు; ఇది మీవలన కలిగినదికాదు, దేవుని వరమే. అది క్రియల వలన కలిగినదికాదు గనుక ఎవడును అతిశయపడ వీలుపడలేదు" (ఎఫెసీ 2 : 8, 9).

మనము కృపచేతనే రక్షింపబడినను, మానవునికి ఏవిధమైన షరతులు, ఆజ్ఞలు, బాధ్యతలు లేవని యర్థముకాదు. మనము విశ్వాసముద్వారా కృపచేతనే రక్షింపబడి యున్నామని ఆత్మావేశలేఖకుడు చెప్పెను. మనుష్యుడు రక్షింపబడునట్లు దేవుడు తన కృపను మానవునికి వెల్లడి పరచెను. ఆ కృపను పొందుటకు విశ్వాసముద్వారా మానవుడు సాగవలెను. దేవుని వాక్యమును వినుటద్వారా విశ్వాసము కలుగును (రోమా 10:17). విశ్వాసము లేకుండ దేవుని కిష్టుడై యుండుట అసాధ్యము గాని విశ్వాసమువలన మనము దేవుని ఆజ్ఞలకు లోబడవలెను. మానవుడు విశ్వసించుటకుగాను సువార్త లోకమందంతటా ప్రకటింపబడవలెని ఆయన ఆజ్ఞయిస్తూ, "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును, నమ్మనివానికి శిక్ష విధించబడును" అని చెప్పెను (మార్కు 16:16). గనుక ఒకడు దేవుని సత్యమును తెలిసికొని దానిని విశ్వసించినప్పుడు అతడు ఆయనకు విధేయుడగును. అతడు విశ్వసించుటకు నిరాకరించిన యెడల అతడు నాశనమగును; ఏలయనగా అవిశ్వాసులను క్రీస్తు రక్షింపజాలడు. మరల ఒకడు విశ్వసించి, విధేయత చూపుటకు నిరాకరించిన యెడల అతని రక్షింప గలిగినంత బలమైన విశ్వాస మతనికి లేదు.

అయితే విశ్వసించి విధేయత చూపుటలో దేవుని కృప నిరర్థకముకాదు. ఒకడు విధేయత చూపినను ఒకని రక్షించుటకు దేవుని కృప అవసరమై యున్నది. దీనినంతటిని సాధ్యపరచినది దేవుని

కృపయే. అయితే ఆయనకు విధేయత చూపుటకు నిరాకరించువారికి ఆయన కృప వర్తించదు.

ఈలోకములో కృపద్వారానే మనము రక్షించ బడితిమి. దేవుడు తన ప్రజలకొరకై దాచియుంచిన అనేక ఆశీర్వాదములతో నమ్మకముగా యున్నవారందరు ఆయన కృప చొప్పుననే పరలోక ములో నిత్యము రక్షింపబడుదురు. గనుక దేవుని కృపవలన రక్షింప బడిన క్రైస్తవులకు అపో. పౌలు చెప్పిన ఈ మాటలతో ముగించు కొందము: "ఏలయనగా సమస్త మనుష్యులకు రక్షణకరమైన దేవుని కృప ప్రత్యక్షమై మనము భక్తిహీనతను, ఇహలోక సంబంధమైన దురాశలను విసర్జించి శుభప్రదమైన నిరీక్షణ నిమిత్తము అనగా మహా దేవుడును మన రక్షకుడునైన యేసుక్రీస్తు మహిమ యొక్క ప్రత్య క్షత కొరకు ఎదురు చూచుచు ఈలోకములో స్వస్థబుద్ధితోను నీతి తోను భక్తితోను బ్రదుకుచుండ వలెనని మనకు బోధించుచున్నది. ఆయన సమస్తమైన దుర్నీతినుండి మనలను విమోచించి సత్క్రియల యందాసక్తి గల ప్రజలను తన కోసము పవిత్ర పరచుకొని తన సొత్తుగా చేసికొనుటకు తన్ను తానే మనకొరకు అర్పించు కొనెను" (తీతు 2:11-14).

---

## కృపద్వారా రక్షణ

### *(Salvation by Grace)*

దేవుని కృపకంటె మరొక దానియందు మానవుడు ఎక్కువ లక్ష్యముంచరాదు. కృప అనగా కరుణ, దయ, కటాక్షము మొదలగు నవి. మన జీవితమంతయు దేవుడు మనయెడల చూపించు కృపను బట్టియే జీవించుచున్నాము. ఈ భౌతిక లోకములో ఆయన గాలిని, నీటిని, ఆహారమును, సూర్యరశ్మిని, నిజానికి సమస్తమును మనకు

ఆయన కృప చేతనే దయచేయుచున్నాడు. అయితే ఆత్మీయ జీవితములో దేవుడు మన కనుగ్రహించు కృపనుగూర్చి ఈ రోజు మనము తెలిసికొనబోవుచున్నాము. మానవుడు కృపవలన రక్షించబడును. లేఖనములు ఈ సంగతిని విపులముగా బోధించుచున్నవి. "మీరు అపరాధములచేతను, పాపములచేతను మీరు చచ్చినవారై యుండగా, ఆయన మిమ్మును క్రీస్తుతోకూడ బ్రదికించెను... అయినను దేవుడు కరుణా సంపన్నుడై యుండి మనము మన అపరాధములచేత చచ్చిన వారమైయుండినప్పుడు సయితము మనయెడల చూపిన తన మహా ప్రేమచేత మనలను క్రీస్తుతోకూడ బ్రదికించెను. కృపచేత మీరు రక్షింపబడి యున్నారు ... మీరు విశ్వాసముద్వారా కృపచేతనే రక్షింపబడి యున్నారు; ఇది మీవలన కలిగినదికాదు. దేవుని వరమే. అది క్రియలవలన కలిగినదికాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు." అని అపొ. పౌలు ఎఫెసులో యున్న క్రైస్తవులను హెచ్చరించెను (ఎఫెసీ 2:1-9). ఇవియేగాక అనేక లేఖనములుకూడ ఇదేసంగతిని బోధించుచున్నవి. దేవుని కృప లేనియెడల నీవు నేనుకూడ నశింతుము.

## దేవునికృప – మానవుని విశ్వాసము.

బైబిలును నమ్మువాడెవడును మనము దేవుని కృపద్వారా రక్షింపబడి యున్నామను సంగతిని కాదనడు. అయితే రక్షింపబడుటకు మనము ఆశించుచున్నయెడల కృషితో మరికొంత మనము గమనించవలసి యుండును. దేవునికృపప్రత్యక్షమైన వారందరు రక్షింపబడగల్గినయెడల, ఈలోకములో యెవడును నశించడు ఏలయనగా సమస్త మనుష్యులకు రక్షణకరమైన దేవుని కృప ప్రత్యక్షమాయెను (తీతు 2:11). సమస్తమనుష్యులను రక్షించగల దేవునికృప వెల్లడి అయినను అనేకులు నశింతురు. "మీరు విశ్వాసముద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీవలన కలిగినదికాదు. దేవుని వరమే".

"నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మనొల్లని వానికి శిక్ష విధించబడును" (మార్కు 16:16). మనుష్యుడు రక్షింపబడుటకు విశ్వాసము అవుసరము. మానవుడు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడును.

రక్షణ సంకల్పము రెండు విధములైనది. 1) దేవుని కృప 2) మానవుని విశ్వాసము. మనకొరకు దేవుడు చేసినదంతయు ఆయన కృప యగును. రక్షించబడుటకు మానవుడు చేయవలసినదంతయు విశ్వాసమువలన చేయవలెను. ఒకడు రక్షింపబడవలెనంటే కృప, విశ్వాసము - ఈ రెండు అత్యవసరము. ఉదాహరణకొరకు : నీరు దాహమును తీర్చును గాని దానిని మనము త్రాగవలెను. ఆహారము ఆకలిని తీర్చును గాని దానిని మనము భుజించవలెను. మా అనుదినాహారము మాకు దయచేయుము అని మనము ప్రార్థించ వచ్చును గాని దానిని సంపాదించుటకు ప్రయత్నమేమియు చేయని యెడల ఆకలితో మాడవలసి వచ్చును. ఆహారము దేవుడిచ్చు యీవియై యున్నది. గాని దానికొరకు మనము కృషి చేయవలెను.

## అందరి యెడల ఉన్న దేవుని కృప

దేవుని కృప అందరి నిమిత్తము ఉన్నది. మానవుని రక్షించు నిమిత్తము దేవుడు చేయగలిగినదంతయు సంపూర్తిగ చేసెను. మానవుడు నశించుచున్నాడంటే ఆదోషము అతనిదే గాని దేవునిదికాదు. మనలను రక్షించు దేవుని కృపను విశ్వాసముద్వారా పొందగలము, పొందవలెను. అయితే ఎటువంటి విశ్వాసము? మృతమైన విశ్వాసము మాత్రముకాదు. ఏలయనగా విశ్వాసము క్రియలు లేనిదైతే అది ఒంటిగానుండి మృతమైన దగును. ప్రాణము లేని శరీర మేలాగు మృతమో ఆలాగే క్రియలు లేని విశ్వాసము మృతము (యాకోబు 2:17, 26). యేసు కాలములో యూదుల అధికారులుకూడ అనేకులు

ఆయనయందు విశ్వాస ముంచిరిగాని సమాజములో నుండి వెలివేయ బడుదుమేమో యని పరిసయ్యులకు భయపడి వారు ఒప్పుకొనలేదు. వారు దేవుని మెప్పుకంటె మనుష్యుల మెప్పును ఎక్కువగా అపేక్షించిరి యని యోహాను 12 : 42, 43 లో వ్రాయబడి యున్నది. ఈ అధికారులకున్న విశ్వాసము యెట్టిది? మృతమైనది!! అని మనము ఇట్టే చెప్పగలముగదా! అయితే మానవుని రక్షించునట్టి విశ్వాసము ఎట్టిది? గలతీ 5:6 లో పౌలు, ప్రేమవలన కార్యసాధకమగు విశ్వాసమే ప్రయోజనకర మగును అని చెప్పుచున్నాడు. జీవముగలదియై కార్యములను సాధించు విశ్వాసము మనలను రక్షించు. దేవునికృపలోనికి నడిపించును. మనుష్యుడు విశ్వాసము నుపయోగించవలెను. రక్షించునట్టి విశ్వాసము విధేయత చూపించు విశ్వాసము.

## విశ్వాసముద్వారా కృపచేత రక్షించబడిన ఎఫెసీయులు

మనుష్యులు విశ్వాసము ద్వారా కృపచేత యెట్లు రక్షించబడిరోయని మనము ఊహించకొనవసరము లేదు. ఎఫెసులోని క్రైస్తవులే దానికి సజీవముగల సాదృశ్యమై యున్నారు. వారికే పౌలు ఎఫెసీ 2:8, 9 ని వ్రాసెను. కృపద్వారా రక్షింపబడుటకు ఎఫెసీయులు ఏమి చేసిరో మనము తెలిసికొనగలిగినయెడల ఈనాడు కూడా మనమును అట్లే చేసి రక్షింపబడగలము కదా. ఎఫెసులో యున్న వారేమిచేసిరి?

ఎఫెసీయులు సత్యవాక్యమును వినిరి (ఎఫెసీ 1:13). గనుక ఒకడు విశ్వాసముద్వారా కృపచేత రక్షింపబడవలెనంటే అతడు సత్యమును వినవలెను. ఏలయనగా వినుటవలన విశ్వాసము కలుగును (రోమా 10:17). ఎఫెసీయులు సత్యవాక్యమును విని క్రీస్తునందు విశ్వాసముంచిరి. (ఎఫెసీ 1:13). ఎఫెసీయులు మారు మనస్సుపొందిరి. అపొ.పౌలు వారికి బహిరంగముగాను, ఇంటింటను బోధించుచు దేవుని యెదుట మారు మనస్సు పొంది మన ప్రభువైన యేసుక్రీస్తునందు

విశ్వాసముంచవలెనని వారికి సాక్ష్యమిచ్చినట్లు అపొ. కా. 20:21లో వ్రాయబడి యున్నది. ఎఫెసీయులు ఒప్పుకొనిరి (అపొ. కా. 19:18). ఆ విశ్వాసముద్వారా కృపచేత రక్షింప బడవలెనంటే క్రీస్తునందలి విశ్వాసమును ఒప్పుకొనవలెను. "ఏలయనగా నీతికలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును. రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును" (రోమా 10:10). ఎఫెసీయులు బాప్తిస్మము పొందిరి. ఎఫెసులో మొదటిగా మార్పు చెందిన వారికి క్రీస్తునుగూర్చియు ఆయన ఆజ్ఞాపించిన బాప్తిస్మమును గూర్చియు బోధింపగా "వారు ఆ మాటలు విని ప్రభువైన యేసునామమున బాప్తిస్మము పొందిరి" (అపొ. కా. 19:5). తరువాత ఎఫెసులోని క్రైస్తవులకు ఒక పత్రిక వ్రాయుచు "ప్రభువు ఒక్కడే, విశ్వాసము ఒక్కటే, బాప్తిస్మము ఒక్కటే" యని అపొ. పౌలు ప్రకటించెను (ఎఫెసీ 4:5). గనుక ఎఫెసీయులవలె విశ్వాసముద్వారా మనము రక్షింప బడవలెనంటే క్రీస్తు నామమున పాపక్షమాపణ కొరకు బాప్తిస్మము పొందవలెను (అపొ. కా. 2:38).

ఎఫెసీయులు విశ్వాసముద్వారా కృపచేత రక్షింపబడిరని దేవుని వాక్యము మనకు తెలియజేయుచున్నది; వారు ఏమిచేసిరోకూడా అది మనకు తెలియజేయుచున్నది. వారు వాక్యమును వినిరి, విశ్వసించిరి, మారుమనస్సు పొందిరి, క్రీస్తునందున్న విశ్వాసమును వారు ఒప్పుకొనిరి, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందిరి. ఆసంగతులనే మానవుడు నేడు కూడ జరిగించిన యెడల అతడు కూడ విశ్వాసముద్వారా కృపచేత రక్షింపబడగలడు. ఏలయనగా దేవుడు పక్షపాతికాడు. ప్రతి జనములోను ఆయనకు భయపడి నీతిగా నడుచుకొను వానిని ఆయన అంగీకరించును (అపొ. కా. 10:34). గనుక ఆయన ఎఫెసీయులకేమి చేసెనో, దానినే మనకును చేయగలడు.

## స్వనీతి కృపను నిరర్థకము చేయును

సమస్త మనుష్యులకు రక్షణకరమైన దేవునికృప ప్రత్యక్షమై

మనము భక్తిహీనతను, ఇహలోక సంబంధమైన దురాశలను విసర్జించి ...ఈ లోకములో స్వస్థ బుద్ధితోను, నీతితోను, భక్తితోను బ్రతుకు చుండవలెనని మనకు బోధించుచున్నది (తీతు 2:11-13). మనము మన స్వనీతిని బట్టి రక్షింపబడలేము. మన రక్షణను మనమే సంపాదించుకొనలేము. దేవుడు ఆజ్ఞాపించిన దానిని చేయుటలో మన స్వనీతిపై ఆధారపడుచున్నామని కాదు. ఆయన ఆజ్ఞాపించిన వన్నియు చేసినతరువాత కూడ మనము నిష్ప్రయోజకులైన దాసులముమాత్రమే (లూకా 17:10). అయినను దేవునియందు భయభక్తులు కలిగియుండి ఆయన కట్టడల ననుసరించి నడుచుచుండవలెను, మానవకోటికి ఇదియే విధి (ప్రసంగి 12:13).

నీవు దేవుని కృపకు లోబడితివా? ఆయన కృపను బట్టి రక్షింపబడ గోరుచున్న యెడల క్రీస్తునందు విశ్వసించుము, పాపముల విషయమై మారుమనస్సు బొందుము, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొంది రక్షించబడుము. ఆయన కృపలో జీవించి ఆనందించుము.

—జాషువా గూటం.

---

## ఈ లోకములో గొప్ప ప్రశ్న

### *( The World's Greatest Question )*

**I** సహోదరులారా మేమేమి చేతుము? అపొ. కా. 2:37

1. పెంతెకొస్తునాడు ప్రజలు పేతురు ప్రసంగించిన సువార్త వినిరి. **అపొ. కా. 2:14-36.**
2. వారు తమ హృదయములో నొచ్చుకొనిరి. గనుక వారు విశ్వసించిరి. అపొ. కా. 2:37.
3. వారడిగిన ఈ గొప్ప ప్రశ్నకు జవాబుగా "మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు

క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు" అని వారికి చెప్పబడెను" (అపొ. కా. 2:38).

4. కాబట్టి అతని వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి. 2:41.

5. ఆ దినమందు ఇంచుమించు మూడు వేలమంది చేర్చబడిరి. 2:42.

6. ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము సంఘములో చేర్చుచుండెను. 2:47.

II నాకు బాప్తిస్మ మిచ్చుటకు ఆటంకమేమిటి? అపొ.కా. 8:36

1. నపుంసకునికి ఫిలిప్పు యేసును గూర్చి బోధించెను. అ. కా. 8:35.

2. అందుకు నపుంసకుడు, "ఇదిగో నీళ్లు; నాకు బాప్తిస్మ మిచ్చుటకు ఆటంకమేమి?" యని అడిగెను. అపొ. కా. 8:36.

3. "నీవు నీ పూర్ణహృదయముతో విశ్వసించిన యెడల పొందవచ్చును" అని పై ప్రశ్నకు ఫిలిప్పు జవాబిచ్చెను. అపొ.కా. 8:37.

4. "యేసుక్రీస్తు దేవుని కుమారుడని నేను విశ్వసించుచున్నాను" అని నపుంసకుడు చెప్పెను. అపొ.కా. 8:37.

5. అప్పుడు "ఫిలిప్పు నపుంసకుడు ఇద్దరును నీళ్ళలోనికి దిగిరి. అంతట ఫిలిప్పు అతనికి బాప్తిస్మ మిచ్చెను". అపొ. కా. 8:38.

6. "వారు నీళ్ళలోనుండి వెడలి వచ్చినప్పుడు ప్రభువు ఆత్మ ఫిలిప్పును కొనిపోయెను, నపుంసకుడు తన త్రోవను వెళ్ళెను; అతడు ఫిలిప్పును మరి యెన్నడును చూడలేదు". అపొ.కా. 8:39. నపుంసకునివలె నీవు బాప్తిస్మము పొందావా?

III ప్రభువా నేనేమి చేయవలెను? అపొ. కా. 22:10

1. సౌలు భక్తిపరుడు, మంచి మనస్సాక్షి గలవాడు, నిష్ఠగల యూదుడే అయినను పాపములోబడి నశించుచుండెను.

2. తనకు ప్రాణాధారమైనట్లు ప్రభువు శిష్యులను అతడు బెదరించుచు, హత్య చేయుచుండెను (అపొ.కా. 9:1).
3. అతడు దమస్కునకు ప్రయాణము చేయుచున్నప్పుడు అకస్మాత్తుగా ఆకాశము నుండి యొక వెలుగు అతనిచుట్టు ప్రకాశించెను (9:3).
4. అప్పుడతడు నేలమీదపడి, సౌలా, సౌలా నీవేల నన్ను హింసించుచున్నావని తనతో ఒక స్వరము పలుకుట వినెను (9:4).
5. ప్రభువా, నీవెవడవని అతడాయన నడిగెను (9:5). ఇక్కడ సౌలు ప్రభువునందు విశ్వసించెను.
6. నేను నీవు హింసించుచున్న యేసును అని ఆయన చెప్పెను (9:6).
7. ప్రభువా నేనేమి చేయవలెనని అతడు అడిగెను (22:10). సౌలు ఇంకను రక్షింపబడలేదు.
8. లేచి పట్టణములోనికి వెళ్లుము, అక్కడ నీవు ఏమిచేయవలెనో అది నీకు తెలుపబడును అని ఆయన జవాబిచ్చెను (9:6). దమస్కులో అతనికేమి చెప్పబడినను దాని నతడు చేయవలెను. దమస్కుకు వెళ్ళు రోడ్డుమీద అతడు రక్షింపబడలేదని గమనించుము.
9. అతడు మూడు దినములు చూపులేక అన్నపానము లేమియు పుచ్చుకొనకుండెను (9:9). దీనిని బట్టి సౌలు తన పాపముల విషయమై మారుమనస్సు పొందెనని ఋజువగుచున్నది.
10. దమస్కులో అననీయ అను ఒక శిష్యుడు అతని యొద్దకు వచ్చి, "నీవు తడవుచేయుట ఎందుకు? లేచి ఆయన నామమును బట్టి ప్రార్థనచేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగివేసుకొనుమని చెప్పెను" (22:16).
11. సౌలు సువార్తను వినెను, విశ్వసించెను, తన పాపముల విషయమై మారుమనస్సు పొందెను, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందెను.

12. పెంతెకొస్తునాటి ప్రజలు, నపుంసకుడు రక్షింపబడిన రీతిగానే సౌలు రక్షింపబడెను.

సౌలు చేసినట్లు నీవు చేసావా?

IV అయ్యలారా, రక్షణ పొందుటకు నేనేమి చేయవలెను? అపొ.కా. 16:30.

1. ఫిలిప్పయిలో పౌలు సీలాలు చెరసాలలో వేయబడిరి (16:23).
2. మధ్యరాత్రివేళ వారు దేవునికి ప్రార్థించుచు, కీర్తనలు పాడుచుండిరి, ఖయిదీలు వినుచుండిరి (16:25).
3. అప్పుడు అకస్మాత్తుగా మహా భూకంపము కలిగెను, చెరసాల తలుపులన్నియు తెరచుకొనెను, అందరి బంధకములు ఊడెను (16:26).
4. చెరసాల నాయకుడు మేలుకొని, చెరసాల తలుపులన్నియు తెరచియుండుట చూచి, ఖయిదీలు పారిపోయిరనుకొని కత్తి దూసి తన్ను తాను చంపుకొనబోయెను (16:27).
5. అప్పుడు పౌలు, నీవు ఏహానియు చేసికొనవద్దు, మేమందరము ఇక్కడనే యున్నామని బిగ్గరగా చెప్పెను (16:28).
6. చెరసాల నాయకుడు దీపము తెమ్మని చెప్పి లోపలికి వచ్చి, వణకుచు పౌలుకును సీలకును సాగిలపడి వారిని వెలుపలికి తీసుకొనివచ్చి - అయ్యాలారా, రక్షణపొందుటకు నేనేమి చేయవలెనని అడిగెను (16:30). ఈ చెరసాల నాయకునికి సువార్త ఇంకను బోధింపబడి యుండలేదు.
7. అందుకు వారు, ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము, అప్పుడు నీవును నీ యింటివారును రక్షణ పొందుదురని చెప్పిరి (16 : 31).

a) ఒకడు విశ్వసించితేనేగాని మరేమియు చేయలేడు;

b) కాగా దేవుని వాక్యము వినుటవలన విశ్వాసము కలుగును (రోమా 10:17).

8. వారు అతనికి అతని ఇంటనున్న వారి కందరికిని దేవుని వాక్యము బోధించిరి (16:32). వారు విశ్వసించగల్గునట్లు ఇది అవుసరము.

9. రాత్రి ఆ గడియలోనే అతడు వారిని తీసికొనివచ్చి వారి గాయములు కడిగెను (యిది మారుమనస్సు యొక్క ఫలితము). వెంటనే అతడును అతని యింటివారందరును బాప్తిస్మము పొందిరి (16:33).

10. చెరసాల నాయకుడు సువార్త (దేవుని వాక్యము) వినెను, ఆజ్ఞాపింపబడిన రీతిగా దానిని విశ్వసించెను, తన పాపముల విషయమై మారుమనస్సు పొందెను, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందెను.

చెరసాల నాయకుడు చేసినట్లు నీవు చేసావా?

V. క్రీస్తే జవాబిచ్చుచున్నాడు:

1. "మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమియ్యుడి" (మత్తయి 28:19).

2. "మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మనివానికి శిక్ష విధింపబడును" (మార్కు 16:15, 16).

3. "క్రీస్తు శ్రమపడి మూడవ దినమున మృతులలో నుండి లేచుననియు, యెరూషలేము మొదలుకొని సమస్త జనులలో ఆయన పేరట మారుమనస్సును పాపక్షమాపణయు ప్రకటింపబడుననియు వ్రాయబడి యున్నది" అని ఆయన చెప్పెను (లూకా 24:46, 47).

మీ ప్రాంతములో యున్న క్రీస్తు సంఘారాధనకు హాజరు కమ్ము !!

—W. A. బ్రాడ్‌ఫీల్డ్.

---

## పునరుద్ధరణ

## (*Restoration*)

ఆదిమ సంఘము క్రీస్తుచే స్థాపించబడి అపొస్తలులచే వ్యాపింపజేయబడెను (మత్త 16:18; 28:18-20). యేసుక్రీస్తు దానికి పునాదియై యుండెను (I కొరింథి 3:11). యేసుక్రీస్తు దానికి శిరస్సయి యుండెను (కొలస్స 1:18). ఆదిమ సంఘము ఆత్మలను రక్షించుటయే దాని లక్ష్యమని విశ్వసించెను (మార్కు 16:15, 16). సంఘము ఆరాధనకు కూడి వచ్చినప్పుడు సభ్యులతో దేవునికి స్తుతి గీతములు పాడిరి మరియు దేవుని వాక్యము బోధింపబడగా వినిరి (అపొ.కా. 2:42; 20:7; I కొరింథీ 16:2; ఎఫెసీ 5:19). ఇది సత్యారాధన యనబడును (యోహాను 5:23, 24). ఆదిమ సంఘ సభ్యులుగా యుండవలెనన్న విశ్వాసులు మారుమనస్సు పొంది పాప క్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందవలెనని ఆజ్ఞాపింపబడిరి (అపొ.కా. 2:38). సంతోషముతో వాక్యము నంగీకరించిన వారు మాత్రమే బాప్తిస్మము పొందిరి. అట్టి వారు సంఘముతో చేర్చబడిరి (అపొ.కా. 2:47).

### భ్రష్టత్వము సంభవించిన విధానము

అయితే కొంతకాలము గడచుసరికి క్రీస్తు సంఘముయొక్క బోధనలను, ఆచరణలను ప్రజలు మార్పుచేయుట మొదలిడిరి. వారు సంఘ పాలన పద్ధతిని మొదట మార్చివేసిరి (అపొ.కా. 20:28-30). వారు దయ్యముల బోధ ననుసరించుటయే గాక దానిని బోధించుట కారంభించిరి (I తిమోతి. 4:1-4). తద్వారా సంపూర్ణ భ్రష్టత్వము

సంభవించెను (2 థెస్స 2:3, 4). ఒక సంఘము ఎంతవరకు తొలగి పోయెనంటే వారు మారుమనస్సు పొందనియెడల వారిని నాశనము చేతునని ప్రభువు వారిని హెచ్చరించెను (ప్రకటన 2:5). కొన్ని శతాబ్దములయ్యేసరికి వందల కొలది సంఘములు దేవుని వాక్యము నుండి తొలగిపోయెను. వారు మానవకల్పిత నామములను ధరించుకొని భిన్న బోధలను, ఆరాధనలను బోధించుచుండిరి.

## పునరుద్ధరణ సంభవించే విధానము

ఈ 20వ శతాబ్దములో మొదటి శతాబ్దపు క్రీస్తు సంఘముగా మన మెట్లుండగలము? వారు మొదటి సంఘముగా ఎట్లయిరో అట్లే! క్రైస్తవు లగుటకు వారేమి చేసిరో అదే మనలనుకూడ క్రైస్తవుల నుగా చేయును. రాజ్యము యొక్క విత్తనము సువార్తయని చెప్ప బడెను (లూకా 8:11). ఆదిమ సంఘమును ఉద్భవింపజేసిన విత్త నమునే మనము విత్తిన యెడల అదేసంఘము ఇప్పుడుకూడ ఉద్భవిం చును. అది నామములోను, ఆరాధనలోను, బోధలోను, ఆచరణ లోను ఒకేరీతిగా యుండును. విత్తనము దాని జాతిఫలమునే స్వాభా వికముగా యిచ్చును. ఒకడు పవిత్ర సువార్తను విత్తి ఒక డినామి నేషన్‌ను తయారు చేయలేడు. అట్లయితే ఒకడు వరిపంటను విత్తి గోధుమలను కోయగలడుగదా! మనము సువార్తను విత్తిన యెడల ఆదిలో అది యేమి ఉద్భవింపజేసెనో దానినే ఇప్పుడును ఉద్భవింప జేయును. సువార్త ప్రకటన యొక్క ఫలితమే క్రీస్తుసంఘము. దానికి వేరైన సంఘమునకు వేరొక విత్తన మవుసరము.

## మా విజ్ఞాపన

ప్రభువు రక్షించేది క్రీస్తుసంఘమునే గనుక నీవు దాని సభ్యు డవు కావలెనని కోరుచున్నాము (ఎఫెసీ 5:23). నీవు క్రీస్తునందు

విశ్వసించవలెను (మార్కు 16 : 16), మారుమనస్సు పొందవలెను (అపో. కా. 17 : 30), క్రీస్తును ఒప్పుకొనవలెను (రోమా 10 : 10), మరియు నీటిలో ముంచడము పొందవలెను (రోమా 6:4; అపో. కా. 2 : 33).

—ఆల్బర్ట్ గార్డనర్.

---

## ఆశ్చర్యముగా చేయబడిన మానవుడు
## *( Fearfully and Wonderfully Made )*

మానవ శరీరముతో పోల్చబడుటకు సాటియైన అద్భుతములు ఈ లోకములో ఏమీ లేవు. మానవుని విజ్ఞానము, యంత్రములు సాధనములయొక్క మొసపంతయు మానవ శరీర అరమరకలో ఇట్టే వెలసిపోవును. మానవుని అస్థిపంజరములో చెవిలోనియెముకలను మినహాయించి ఉక్కునుమించి మన్నగల 200 ఎముకలున్నవి. ప్రతి కీలులోను అతి బిగువుగా అమర్చబడి దానిలో తయారుచేయబడే నూనెలో అవి తిరుగుచు యుండును.

సామాన్యముగా ప్రతి మానవుడు రోజుకి 2500 కేలరీల శక్తిని తన శరీరములో తయారుచేయును. ఇది 25 కప్పుల కాఫీ తయారుచేయుటకు సరిపడే వేడి. మెదడులో ఒక తాపక్షమ నిర్ధారకము (Thermostat) యున్నది. అది నీ శరీరములోని ప్రతి భాగముతోను సంబంధము కలిగియున్న నరములతో తయారు చేయబడినది. శరీరములో ఒక భాగము వేడెక్కిపోయినా లేక చల్లబడిపోయినా కంట్రోలు కేంద్రమునకు సిగ్నలు ద్వారా వెంటనే తెలియజేయబడును. తద్వారా చర్మములోని రక్తనాళములు వేడినిచ్చుటకో లేక చల్లదనము చేయుటకో వ్యాపకమగును లేదా సంకోచించును. ఎక్కువ చల్లదనము కావలసివచ్చినప్పుడు చెమటపట్టును. దేవుడు

నీకిచ్చిన ఎయిర్ కండిషన్ పద్ధతికంటె శ్రేష్ఠమైన పద్ధతిని ఏమానవుడు కనిపెట్టలేదు.

నీ శరీరములోని ఆశ్చర్యకరమైన విద్యుచ్ఛక్తి పద్ధతి నొకమారు గమనించుము. అది ఊహాతీతమైనది. మానవుని మెదడులో 100 లక్షల నరముల కణములున్నవి.—ఈ ప్రతి కణములోని న్యూటాన్లను ఒక్కొక్కటి .07 వోల్టుల శక్తితో పనిచేయును. నీ కళ్ళు 300000 "ప్రైవేట్ టెలిఫోన్ లైన్లతో" మెదడుకు అతికించ (కనెక్ట చేయ) బడినవి. పూలజాడీలోని పూలగుత్తిని నీ వొకమారు చూడగానే నీ మెదడు, ఒక్కొక్క పువ్వుయొక్క సైజు, ఆకారము, రంగు, రంగుల పరివర్తము, వాసన మొదలగు వాటిని గూర్చి కొన్ని వేల ప్రత్యేక వర్తమానముల నందుకొనును.

మానవుడు తయారుచేసిన అతి సున్నితమైన యాంత్రిక హస్తము దేవుడు నీకిచ్చిన హస్తము దగ్గిర ఎందుకు పనికిరాదు. దేవుడు తయారుచేసిన చేయి వాద్యములను వాయించును, యంత్రములను నడుపును, చిత్రములను చిత్రీకరించును, అతి సున్నితమైన ఆపరేషన్లను చేయును. దేవుడిచ్చిన చేయి ఆశ్చర్యకరమైన ఒక పరికరము.

నీకన్ను మానవునికి తెలిసిన బహు వెలగల ఒక కెమెరా. ఏ కెమేరాలో లేని అంతరంగిక అడ్జస్టమెంటులతోను, ఆటోమేటిక్ పద్ధతి తోను అది తయారు చేయబడినది. ప్రతి కన్నులోను పదికోట్ల నరముల కణము లున్నవి. అవన్నియు పరిపూర్ణ ఏకత్వముతో పనిచేయుటవలన నీవు దగ్గిరగా యున్న వాటిని, బహు దూరముగా యున్న వాటిని, వాటి వాటి స్వాభావిక రంగులలో చూడగలుగు చున్నావు.

నీ చెవులు 1500 శృతులుగల శ్రావణ యంత్రములు. మామూలు పియానాలో 88 శృతులు మాత్రమే యున్నవి. మానవ చెవి ఎంత సున్నితమైనదంటే అతినిశ్శబ్దముగా యున్న (**Sound Proof**) గదిలో రక్తనాళముల నుండి రక్తము ప్రవహించు శబ్దమును నిజముగా నీవు వినవచ్చును.

గుండె నిజముగా పనిచేసే ఒక యంత్రము. నీ శరీరములో ఒక లక్షమైళ్ళ రక్తనాళము లున్నవి. అయినను నీగుండె వీటన్నిటిగుండా రక్తమును ప్రవహింపజేయుచునే యున్నది. సామాన్య మానవుని గుండె రోజుకి ఒక లక్షసార్లు కొట్టుకొనును. అయినను ప్రతి సెకనులో 16వ భాగము మట్టుకది విశ్రమించును. అనగా సగటున నీ గుండె రోజుకి ఆరుగంటలు లేదా సామాన్య మానవుని జీవితంలో 20 సంవత్సరములు అది విశ్రమించును.

అన్నిటికంటె గొప్పది మానవుని మేధస్సు. అది వర్ణనాతీతమైనది. అది ఆలోచించుటకు, జ్ఞాపక ముంచుకొనుటకు, యోచించుటకు, వివేచించుటకు శక్తిగలది. దానిలో జ్ఞాన వివేకములు, అంతరాత్మ, భావములు మొదలగునవి ఇమిడి యున్నవి. దేవుడు తనకు తానే నివసించగల చోటు అది. దేవుని ఆశ్చర్య చకిత సృష్టి మానవుడు!!

అందుకే దావీదు మహారాజు ఇట్లనుచున్నాడు: "నా అంతరింద్రియములను నీవే కలుగజేసితివి. నాతల్లి గర్భమందు నన్ను నిర్మించినవాడవు నీవే. నీవు నన్ను కలుగజేసిన విధము చూడగా భయమును, ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి" (కీర్తన 139:13, 14).

—జేక్ ఎక్సన్.

# "నీవు క్రైస్తవుడవు కాగోరుచున్న యెడల...."

## *( To become a Christian... )*

1. నీవు మొదట దేవుని వాక్యమును విని, దేవునియందును యేసు క్రీస్తునందును విశ్వాస ముంచవలెను :

a) "కాగా వినుట వలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును" (రోమా 10:17).
యోహాను 20:30-31 చదువుము.

b) "విశ్వాసము లేకుండ దేవునికి ఇష్టుడై యుండుట అసాధ్యము; దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను" (హెబ్రీ 11:6).

c) "నమ్ము ప్రతివానికి...రక్షణ కలుగజేయుటకు సువార్త దేవుని శక్తియై యున్నది. ఎందుకనిన, నీతిమంతుడు విశ్వాస మూలముగా జీవించునని వ్రాయబడిన ప్రకారము విశ్వాస మూలముగా అంత కంతకు విశ్వాసము కలుగునట్లు దేవుని నీతి దాని యందు బయలుపరచ బడుచున్నది" (రోమా 1:16, 17).

d) "మీరు దేవుని యందు విశ్వాస ముంచుచున్నారు, నాయందును విశ్వాసముంచుడి" యని యేసు చెప్పెను (యోహాను 14:1). "నేను ఆయననని మీరు విశ్వసించని యెడల మీరు మీ పాపములోనే యుండి చనిపోవుదురని" ఆయన చెప్పెను (యోహాను 8:24).

2. నీ పాపముల విషయమై మారుమనస్సు పొందవలెను :

a) "మీరు మారుమనస్సు పొందని యెడల మీరందరును ఆలాగే నశింతురు" (లూకా 13:3, 5).

b) ఆ అజ్ఞాన కాలములను దేవుడు చూచి చూడనట్టుగా ఉండెను; ఇప్పుడైతే అంతటను అందరును మారుమనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు" (అపొ. కా. 17:30).

3. యేసుక్రీస్తు నామమును మనుష్యుల యెదుట ఒప్పుకొనవలెను :

a) "మనుష్యుల యెదుట నన్ను ఒప్పుకొనువాడెవడో పరలోకమందున్న నా తండ్రి యెదుట నేనును వానిని ఒప్పుకొందునని" క్రీస్తు చెప్పెను (మత్త 10:32).

b) "యేసు ప్రభువని నీనోటితో ఒప్పుకొని దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల నీవు రక్షింపబడుదువు" (రోమా 10:9).

4. నీవు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందవలెను :

a) "మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి" (అపొ. కా. 2:38).

b) "గనుక నీవు తడవుచేయుట ఎందుకు? లేచి ఆయన నామమును బట్టి ప్రార్థనచేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగివేసికో" (అపొ. కా. 22:16).

c) "దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది" (1 పేతురు 3:21).

d) "క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు" (గలతీ 3:27).

5. నీవు పై విషయములకు లోబడిన యెడల క్రైస్తవుడ వగుదువు. క్రీస్తు సంఘములో చేర్చబడుదువు :

a) "కాబట్టి అతని వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి; ఆదినమందు ఇంచుమించు మూడువేలమంది చేర్చబడిరి". "మరియు ప్రభువు రక్షణ పొందుచున్నవారిని అనుదినము వారితో చేర్చుచుండెను" (అపొ. కా. 2:41, 47).

b) "మన మందరము ఒక్క శరీరములోనికి ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందితిమి" (1 కొరింథీ 12:13).

6. క్రీస్తు సంఘములో చేర్చబడిన తరువాత నమ్మకమైన క్రైస్తవులతో స్థానిక క్రీస్తు సంఘములో నీవు ఆయన నారాధించి ఆయనకు పనిచేయవలెనని దేవుడు నిన్ను కోరుచున్నాడు. అట్లు చేయుటలో దేవుడు నిన్ను, నీ జీవితమును అంగీకరించును. "యేసు నేనే మార్గమును, సత్యమును, జీవమును; నాద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడు" అని చెప్పెను (యోహాను 14:6).

"క్రీస్తు సంఘము లన్నియు మీకు వందనములు చెప్పుచున్నవి" (రోమా 16:16).

---

## నేడు దేవుడు జీవించుచున్నాడా?

## *( Does God live today? )*

దేవుడు మృతి జెందెనని మానవులు ప్రకటించు కాలములో మనము జీవించుచున్నాము. నిజానికి ఆయన ఎప్పుడు ఉండియుండలేదని వారనుకొనుచున్నారు. సరిగదా ఆయన యున్నాడని అనుకొన్నవారు కూడ, ఆయన ఇక జీవించుటలేదని భావించుచున్నారు. కొందరు సృష్టికర్తయొకడు ఉన్నాడని నమ్మనేలేదు. విశ్వాసులలో అనేకులు అవిశ్వాసులగుచున్నారు. అది ఎందువలన? దైవసృష్టి కర్తయొక్క ఉనికిని

ఎవరైనను ఎట్లు నిరాకరించగలరు? అనేక ఋజువులున్నను అంత తీవ్రమైన నిర్ణయమును ఎవరైనను ఎట్లు గైకొనగలరు? అట్లుచేసి యథార్థతయెడల తమ కన్నులనెట్లు మూసికొనగలరు? అట్లు చేయుటకు అనేక కారణములున్నవి. గాని ప్రాముఖ్యముగ ప్రజలు ఒకఉన్నత మూర్తియెడల తమకున్న బాధ్యతలనుండి పారిపోదలచుకొనుట గొప్ప కారణముగ కన్పడుచున్నది.

మనచుట్టూయున్న మత ప్రపంచములో అనుసరింపబడుచు పూజింపబడుచున్న దేవుండ్లనేకములు కలవు. వాటిలో కొన్ని తర తరాలుగా అందింపబడిన విగ్రహములు, ప్రతిమలు; మరికొన్ని వివిధ రూపములు ధరించినట్టివి. అవి కేవలము మానవుల ఊహల ప్రతి ఫలమే. ఈఅబద్ధ దేవుండ్లచుట్టూ అన్నిరకములైన మతములు, ఆచార ములు నెలకొల్పబడినవి.

మన ప్రాథమిక ప్రశ్నను మరల వేసుకొందము. దేవుడున్నాడా? ఆయన తత్వము పౌరాణికమా, ఆయన ప్రకృతిలో ఒకభాగమా, ఆయన ఒక వేదాంతమా లేక ఆయన జీవించు వ్యక్తియా? ఆయన యెవరు? ఆయన ఎక్కడ జీవించును? మనము జవాబునీయుటకు ప్రయ త్నించు ప్రశ్నలలో ఇవికొన్ని. ఈక్రింది సంగతులను మనము గమ నించవలయును.

1. నేడు దేవుడు జీవించుచున్నాడు. ఆయన ఎల్లప్పుడు జీవించెను. ఆయన నిత్యము జీవించుచు యుండును. ఈసందర్భముగ యున్న వాస్తవములను మనము గమనించిన యెడల ఇంకొక నిర్ణయా నికి మనము రాలేము; ఉదాహరణ కొరకు ఈలోకమును, అందున్న సమస్త సంగతులను ఆలోచించుము. అది యెక్కడనుండి వచ్చెను? అది యెక్కడ యున్నది? దానిలో మనమొక భాగమై యున్నాము. ఇదంతయును దానికదే సంభవించెనా? ఒక ఆకస్మిక సంఘటనవలన అదికలిగెనా? తప్పకుండ అట్లుకాదు. భూమిని దానిజంతువులను, పక్షు

న్నది. ప్రకృతియొక్కయు, నేటి విజ్ఞానశాస్త్రము యొక్కయు యథార్థతలన్నిటితోను అది సమైక్యత కలిగియున్నది. దానిని నీవు చదివి ధ్యానించుము. నీవుకూడ దేవునియందు విశ్వాసివి తప్పక కాగలవు. అప్పుడు నీవు లక్షలాది ప్రజలతో నేడు దేవుడు జీవించుచున్నాడని ఏకీభవింతువు.

— జె. సి. ఛోట్

---

*From*

**SATYA WAKKU**
P.O. Box 80
KAKINADA–533 001

**BOOK-POST**
Printed Book only

To

..........................................

..........................................

..........................................